ప్రజాశక్తి





సోమవారం 10 ఏప్రిల్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

దశాదిశ లేని పౌడ

- కార్యాలయానికి భవనం లేదు
- ఫర్నీచర్, కంప్యూటర్లు ఇవ్వని ప్రభుత్వం
- వి.సి.గా పశుసంవర్ధక శాఖాధికారి
- ఎమ్‌డి అధికారాలపై అస్పష్టత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



సిఆర్‌డిఎ పరిధిలో ఉన్న కొంత భాగంతో కలిసి పల్నాడు జిల్లా మొత్తాన్ని ఒకే పట్టణాభివృద్ధి సంస్థగా ఏర్పాటు చేస్తూ నాలుగు నెలల క్రితం ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం ఇంత వరకు తగిన విధి విధానాలు వెల్లడించలేదు. పల్నాడు పట్టణాభివృద్ధి సంస్థ (పౌడ) కార్యాలయానికి భవనం లేదు. ఫర్నీచర్ ఇవ్వలేదు. ఉద్యోగులను నియమించలేదు. చైర్మన్‌గా నర్సరావుపేటకు చెందిన మిట్టపల్లి రమేష్‌బాబును నియమించారు. ఆయన రెండు నెలల క్రితం అట్టహాసంగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కార్యాలయం లేదు. ఆయన తన సొంత కార్యాలయాన్నే 'పౌడ' కార్యాలయంగా వినియోగించుకుంటున్నారు. నెల రోజుల క్రితం 'పౌడ' వైస్ చైర్మన్ జిల్లా పరిషత్ మాజీ సిఇఒ జి.శ్రీనివాసరెడ్డిని నియమించారు. ఆయన మాతృశాఖ పశు సంవర్ధక శాఖ కాగా ఆయన ఆ శాఖలో పనిచేయకుండా డిప్యూటేషన్లపై తరచూ ఏదో ఒక శాఖ జిల్లా అధికారిగా పనిచేస్తారు. గతంలో డ్వామా పీడీగా జిల్లా పరిషత్ సిఇఒగా పనిచేశారు. జిల్లా పరిషత్ నుంచి ఇటీవల బదిలీ చేసిన ప్రభుత్వం మాతృశాఖకు పంపింది. పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో ఉన్న 'పౌడ'కు ఆయన శాఖకు సంబంధం లేకున్నా రాజకీయ పలుకుబడి ఉపయోగించి 'పౌడ' విసిగా పోస్టింగ్ తెచ్చుకున్నారు.

సహజంగా పట్టణాభివృద్ధి సంస్థలకు విసి, ఎమ్‌డిగా ఐఎఎస్‌లను నియమిస్తారు. లేదంటే ఆర్‌డిఒ స్థాయి అధికారిని నియమిస్తారు. లేదంటే మున్సిపల్ పరిపాలన శాఖలో అనుభవం కలిగిన అధికారిని నియమిస్తారు. అయితే అనూహ్యంగా పట్టణాభివృద్ధి శాఖ అధికారిని నియమించడం చర్చనీయాంశమైంది. పల్నాడు జిల్లాకు చెందిన ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఆయన నియామకంలో కీలక భూమిక పోషించారు. ఆయన్ను వైస్ చైర్మన్‌గా నియమించినా మేనేజింగ్ డైరెక్టర్ హోదాను కల్పించలేదని తెలిసింది. 'పౌడ'కు సిబ్బందిని కేటాయించకపోవడంతో కొన్ని సచివాలయాల నుంచి సిబ్బందిని డిప్యూటేషన్‌పై కేటాయించాలని కోరినా అధికారులు అంగీకరించలేదు. ▶ 2లో



వైసిపి శ్రేణులు

అమరావతిలో హైడ్రామా

- అవినీతి, అక్రమాలపై నువ్వంటే...నువ్వే
- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మాటల యుద్ధం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి/అమరావతి

అమరావతిలో ఆదివారం హై డ్రామా నడిచింది. పెదకూరపాడు నియోజకవర్గంలో టిడిపి, వైసిపి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై తాము చర్చకు సిద్ధమంటే తాము సిద్ధమని ప్రకటించుకున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే అందుకు విరుద్ధంగా వ్యవహరించారు. చర్చకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను ముందుగానే అరెస్టు చేసి క్రోసూరు పోలీసు స్టేషన్‌కు తరలించగా అధికార పార్టీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అమరావతి ఆలయం వద్దకు వచ్చి మీడియాతో, కార్యకర్తలతో మాట్లాడి వెళ్లిపోయారు. మరోసారి ఒకరిపై మరొకరు పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. ప్రతిపక్ష టిడిపిపై పోలీసులు ప్రతాపం చూపగా అధికారపార్టీ కార్యకర్తలు, ▶ 2లో



టిడిపి శ్రేణులు

మిర్చి ధరల తగ్గుదల తాత్కాలికమే

- బంగ్లాదేశ్‌కు నిలిచిన ఎగుమతులు
- రైతులకు మెరుగైన సౌకర్యాలకు ప్రాధాన్యం
- రూ.7 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
- ప్రజాశక్తితో మిర్చియార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి

ఇంటర్వ్యూ

8 లో

అన్యాయం, భారాలపై గ్రామగ్రామాన ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

- ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య
- అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బహిరంగ సభలు
- పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి - సత్తెనపల్లి

ప్రజలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోపుతున్న భారాలు, రాష్ట్రానికి చేస్తున్న అన్యాయంపై గ్రామగ్రామానా ప్రచారం చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య చెప్పారు. ఈ మేరకు ఆ పార్టీ పల్నాడు జిల్లా కమిటీ సమావేశం స్థానిక పుతుంబాక భవన్‌లో ఆదివారం నిర్వహించారు. సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు అధ్యక్షత వహించగా కృష్ణయ్య మాట్లాడుతూ విభజన హామీలైన పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా తదితరాలు ఇవ్వకుండా కేంద్రం తీవ్రంగా మోసం చేసిందన్నారు. అయినా రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన సైతం బిజెపితో అంటకాగుతున్నాయని దుయ్యబట్టారు. ▶ 2లో

ప్రచారానికి ప్రణాళిక

14-30 తేదీల్లో గుంటూరు నగరంలోని పలు ప్రాంతాల్లో సిపిఎం, సిపిఐ సభలు

5 లో



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సోమవారం సాయంత్రం) : 6.27

సహరీ (మంగళవారం ఉదయం) : 4.38



రాస్తారోకో చేస్తున్న రైతులు, టిడిపి నాయకులు

సాగునీటి కోసం రాస్తారోకో

జలవనరుల శాఖ మంత్రి నియోజకవర్గంలో పైరు చేతబట్టి రైతుల ఆందోళన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న సత్తెనపల్లి మండలంలో సాగునీటి కోసం రైతులు ఆందోళన చేపట్టారు. మిర్చి, వరి, మొక్కజొన్న మొక్కలు పట్టుకుని రాస్తారోకో చేశారు. మండలంలోని లింగంగుంట మేజర్ వద్ద గుంటూరు - మాచర్ల రహదారిపై రైతులు టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన చేపట్టారు. సాగునీరు విడుదల చేసి మిర్చి, మొక్కజొన్న, వరి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. పంటలు చివరి దశలో ఉన్నాయని ▶ 2లో

అన్యాయం, భారాలపై గ్రామగ్రామాన ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

పంటలకు మద్దతు ధర దక్కక సాగుకు రైతులు దూరమవుతుండగా మరోవైపు ఎరువులపైనా సబ్సిడీని ఎత్తి వేసి రైతులపై మరింత భారాలకు కేంద్రం సిద్ధమైందని విమర్శించారు. ఈ నేపథ్యంలో కేంద్రం చేస్తున్న అన్యాయాలు, వేస్తున్న భారాలపై అన్ని గ్రామాల్లోనూ ఈనెల 14 అంబేద్కర్ జయంతి నుండి 30వ తేదీ వరకూ పల్నాడు జిల్లాలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఉమ్మడి రాజకీయ ప్రచారం చేపడుతున్నట్లు చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను పెంపుతో పట్టణ ప్రజలపై పెనుభారం మోపిందని, కేంద్రం ఆదేశాల మేరకు చెత్త పన్ను వసూలు చేస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో ప్రజలపై కేంద్రం మోయలేని భారం వేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించే ప్రచారంలో భాగంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభలు ఉంటాయని, ప్రజలు అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకష్ణ, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్.ఆంజనేయ నాయక్, జి.రవిబాబు, సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, నాయకులు జి.బాలకృష్ణ, డి.విమల, పి.మహేష్, జి.మల్లేశ్వరి, డి.శివకుమారి, కె.హనుమంతురెడ్డి పాల్గొన్నారు.

సాగునీటి కోసం రాస్తారోకో

(మొదటి పేజీ తరువాయి)

సాగునీరు విడుదల చేయకుంటే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వెలిబుచ్చారు. మంత్రి అంబటి రాంబాబు సత్వరమే స్పందించాలని, పొలాలకు సాగునీరు అందించి కాపాడాలని కోరారు. నీరు సరఫరా చేయకుంటే మంత్రి పదవికి మంత్రి రాజీనామా చేయాలన్నారు. దాదాపు 40 నిముషాల ఆందోళన అనంతరం వాహనాలు భారీగా నిలిచిపోవడంతో సత్తెనపల్లి రూరల్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. నాయకులతో మాట్లాడి ఆందోళనను విరమింపజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం.శివనాగమల్లేశరరావు, ఎ.అమరేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు, జి.అప్పారావు, సాంబశివరావు, కొమెరపూడి, నందిగామ, పెదమక్కెన రైతులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

సమస్యల పరిష్కారానికి టిడిపి కృషి

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం టిడిపి ముందు ఉంటుందని, వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత స్థానం ఉంటుందని టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ,టీడీపీ నాయకులు దారా దాసు,ఇట్టా పెంచలయ్య,దానబోయిన సుందరరావు యాదవ్,ఒలేటి రాము,కళ్ళం బాపిరెడ్డి,అద్దంకి మురళి, చిన్న పోతుల చిన్న, ఇట్టా భాస్కర్, బెజ్జం రామకష్ణ,అన్నెం కుసుమ, కొసరాజు శైలేజా,మైనార్టీ అధ్యక్షుడు చాంద్బాషా,ఎస్సీ సెల్ అధ్యక్షులు పీటర్ పాల్, కె. విజయకుమార్, డి. వేణుగోపాల్, టి. శ్రీను, కె.అనిల్, కె.నాగరాజు, సింహాచలం, చల్లా శ్రీను, డి.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.


చర్చకు వస్తున్న ఎమ్మెల్యే నంబూరి శంకరరావు


అరెస్టు అయిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్


అమరావతి మోహరించిన పోలీసులు

అమరావతిలో హైడ్రామా

(మొదటి పేజీ తరువాయి)

నాయకులతో సుతిమెత్తగా మాట్లాడి శాంతపరిచారు. శ్రీధర్‌ను పోలీసులు అరెస్టు చేసిన తరువాత కూడా దమ్ముంటే చర్చకు రావాలని శంకరరావు సవాల్ విసరడం గమనార్హం. టిడిపి హయాంలో ఉచిత ఇసుక పేరుతో వందల కోట్లు దోచుకున్నారని, ఆ కోట్లన్నీ శ్రీధర్ ఖాతాలోకి వెళ్లాయని ఆరోపించారు. సదావర్తి భూముల కుంభకోణాన్నీ ప్రస్తావించారు. పేకాట క్లబ్‌లు, క్రికెట్ బెట్టింగులు వంటి మాఫియా కార్యకలాపాలన్నీ శ్రీధర్ హయాంలోనే జరిగాయని అన్నారు. ఇందుకు తన వద్ద అన్ని ఆధారాలున్నట్లు చెప్పారు. టిడిపి హయాంలో ఇసుక తవ్వకాల పేరుతో తీసిన గుంతల్లో పడి 28 మంది మరణించారని, అప్పుడు వారు తీసిన గుంతల్లోనే ఇటీవల ఇద్దరు యువకులు కూడా మరణించారని అన్నారు. ఇసుక విక్రయాలకు తనకు సంబంధం లేదని, ఇసుక ద్వారా సొమ్ము నేరుగా ప్రభుత్వానికి వెళ్తోందని, దాంట్లో తాను అవినీతి ఎలా చేస్తానని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల రూపంలో పెదకూరపాడు నియోజకవర్గంలో రూ.1370 కోట్లు పేదల ఖాతాల్లో జమ చేయగా రూ.650 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామన్నారు. ఎప్పుడో కన్నా లక్ష్మీనారాయణ హయాంలో అనుమతి వచ్చినా, కనీసం పాలిటెక్నిక్ కాలేజ్ కట్టలేకపోయారని విమర్శించారు. తాను ఏడాదిలోనే కాలేజీ నిర్మించానని, మాదిపాడు వద్ద కృష్ణానది వద్ద బ్రిడ్జి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు.

ఒక్కడినే వచ్చా అంగ బలంతో అరెస్టు చేయించారు : శ్రీధర్

అమరలింగేశ్వర స్వామి సాక్షిగా అవినీతి చిట్టా విప్పేందుకు ఎమ్మెల్యే సవాల్‌కు ప్రతి సవాలుగా 10 గంటలకే అమరావతి వచ్చానని, పోలీసులతో అరెస్టు చేసి గుడి వరకు తనను చేరనివ్వకుండా చేశారని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. తనను అరెస్టు చేయించి మళ్లీ దమ్ముంటే రమ్మని సవాల్ విసరుతారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఉత్తర కుమార కోతలు మానుకోవాలన్నారు. అరెస్టు చేయించి ఏడు గంటల పాటు బస్సులోనే ఎక్కడెక్కడో తిప్పి అనంతరం ఇంటికి చేర్చారని శ్రీధర్ మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని, ఎమ్మెల్యే అవినీతి చిట్టా విప్పుతానని అన్నారు. వైసిపి హయాంలో అభివృద్ధి ఏమీ జరగలేదని, దీనిపై తాను ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని ప్రకటించారు.

దశా దిశ లేని 'పౌడ'

(మొదటి పేజీ తరువాయి)

దీంతో నరసరావుపేట మున్సిపాల్టీ నుంచి ఇద్దరు ముగ్గురు ఉద్యోగులను 'పౌడ' కార్యాలయంలో వినియోగించుకుంటున్నారు. ఈ సంస్థకు ఇప్పటి వరకు తగిన విధి విధానాలు కేటాయించలేదు. పట్టణాభివృద్ధి సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌తోపాటు సభ్యులను కూడా నియమించాల్సి ఉన్నా ఇంకా ఎవర్నీ నియమించలేదు. వైస్ చైర్మన్‌కు మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతలు ఇవ్వడం ఆనవాయితీ అయినా ఇంత వరకు స్పష్టమైన ఉత్తర్వులు వెలువరించలేదు.

మరోవైపు చైర్మన్, వైస్ చైర్మన్ ప్రస్తుతం 'పౌడ' పరిధిలోకి వచ్చే గ్రామాల్లోని భూములు, వెంచర్లు, అనుమతుల వివరాలను సేకరిస్తున్నారు. నిర్మాణాలకు,వెంచర్లకు 'పౌడ' అనుమతి తీసుకోవాలని ఇంత వరకు మున్సిపాల్టీలకు, పంచాయతీలకు పురపాలక శాఖ నుంచి ఉత్తర్వులేమీ రాలేదని చెబుతున్నారు. దీంతో ఎవరు ఎటువంటి ప్రతిపాదనలూ పంపడం లేదు. మరోవైపు పల్నాడు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో అనధికారిక వెంచర్లు జోరుగా వెలుస్తున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములు మార్పిడి చేస్తున్నారు. నిబంధనలను పట్టించుకోకుండా రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారులు కూడా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

వెంచర్లకు అనుమతివ్వాల్సిన పౌడ నిర్వహణకు ఇంకా నిర్ధిష్టంగా ఆదేశాలు రాకపోవడం వల్ల ఎవ్వరూ నియంత్రించడం లేదు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావడం లేదు. కాల్వ గట్లను సైతం ఆక్రమించి రోడ్లు వేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు రియల్టర్లు కనీస నిబంధనలనూ పాటించడం లేదని, రాజకీయ పలుకుబడితో వ్యవసాయ భూముల్లో ప్లాట్ వేసి విక్రయిస్తున్నారని తెలిసింది. భూ మార్పిడికి పంచాయతీ, మున్సిపాల్టీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మొత్తం భూమి విలువలో ఐదు శాతం ఫీజును స్థానిక సంస్థలకు చెల్లించాలి. మొత్తం భూమిలో 10 శాతం కమ్యూనిటీ వినియోగం కోసం వదిలిపెట్టాలి. వీటిపై స్పందన లేదు. కొత్తజిల్లా కేంద్రంగా నర్సరావుపేట నిర్ణయమైన తర్వాత నర్సరావుపేట, వినుకొండ నియోజకవర్గాల్లో ధరలు భారీగా పెంచారు. అంతర్గత రహదారుల కోసం గ్రావెల్‌ను అనధికారికంగా అమ్ముకుంటున్నారు.

చంద్ర రాజేశ్వరరావుకు నివాళులు


వినకొండలో నివాళులర్పిస్తున్న నాయకులు

సత్తెనపల్లి రూరల్:భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆదర్శ కమ్యూనిస్ట్,తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.సత్తెనపల్లి సిపిఐ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు పాల్గొని చంద్ర రాజేశ్వరరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైవీ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం చంద్ర చేసిన సేవలను కోనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు, నరిశేటి వేణుగోపాల్, సిపిఐ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి, పి.యిర్మీయా,ఎఐటియుసి సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి, కంభాల. శ్రీనివాస్, సుభాని ,రహమాన్ ,మన్నెం. నరశింహరావు, కంబాల ఆనంద్. దారా మస్తాన్, జంపని శ్రీహరి, కట్టా శంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు .

వినుకొండ:భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్ర నాయకులు, భూ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా వినుకొండలోని శివయ్య భవన్లో ఘనంగా నిర్వహించారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరని, భారతదేశంలో కులమత పీడనలు లేని వర్గ దోపిడీ లేని సమ సమాజ స్థాపన కోసం జీవితాంతం పోరాడిన యోధుడు కామ్రేడ్ సిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము, సిపిఐ నాయకులు బి సాగర్, వెంకటేశ్వర్లు, ఎ. పవన్ కుమార్, పేరు పోగు మార్కు, మల్లికార్జునరావు, కుంచాల అఖిల్, పి. శశి కుమార్, షేక్ షరీఫ్, షేక్ గఫార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మంగళగిరి

సిపిఐ అగ్ర నేత చంద్ర రాజేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వేములపల్లి శ్రీకృష్ణ వర్ధంతి సందర్భంగా ఆదివారం సిపిఐ కార్యాలయంలో వాళ్ళ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలబడి చివరిదాకా పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, కంచర్ల కాశయ్య, జాలాది జాన్ బాబు, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ నాయకులు ఎస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైద్య రంగంలో సిఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వర ప్రసాద్ అన్నారు. ఆదివారం వైసిపి ప్రాంతీయ కార్యాలయంలో "జగనన్న పాలనలో వైద్య రంగ సంస్కరణలు " అనే అంశం పై చర్చా కార్యక్రమం జరిగింది. వైసిపి డాక్టర్స్ సెల్ విభాగం అధ్యక్షులు డాక్టర్ వై.షేక్ అధ్యక్షత వహించారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ గత నాలుగేళ్లలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 49 వేల మంది డాక్టర్లు, ఉద్యోగులను నియమించారని తెలిపారు. నాడు -నేడు పథకం ద్వారా ఆస్పత్రులను అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే పేదల సంఖ్య బాగా పెరిగిందన్నారు. సభలో డా. బాలకృష్ణ, డా రాజశేఖర్, డా సురేంద్ర రెడ్డి, డా. అయేషా, డా. రాజా, డా. కోటి తదితరులు డొక్కా మాణిక్య వర ప్రసాద్ సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమం లో డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డా.అశోక్ రెడ్డి, డా. అశోక్, రాష్ట్ర కమిటీ మెంబెర్ డా.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానది ఈతకు దిగి బీటెక్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల పరిధిలో రాయపూడి గ్రామంలోని కృష్ణానదిలో బిటెక్ విద్యార్థి ఆదివారం మృత్యువాత పడ్డాడు. రాజధాని అమరావతి లోని ఐనవోలు వద్ద ఉన్న విట్ యూనివర్సిటీలో కె.సాయి లోహిత్ (22) బిటెక్ (ఇ సి ఇ)నాలుగో సంవత్సరం చదువు తున్నాడు. కృష్ణాజిల్లా చల్లపల్లికి చెందిన సాయి లోహిత్ ఆదివారం సాయంత్రం నదిలో ఈత కోసం తన స్నేహితులతో కలిసి వెళ్లాడు. స్నేహితులతో కలిసి నదిలో దిగిన అతను గల్లంతయ్యాడు. లోహిత్ కోసం గాలిస్తున్నారు. స్నేహితులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. రాత్రి పదిగంటల తర్వాత అతని మృతదేహాన్ని నదిలో నుంచి బయటకు తీశారు.




సాయి లోహిత్ మృతదేహం, సాయి లోహిత్ (ఫైల్‌ఫొటో)

మహిళపై వేడి నూనె పోసిన భర్త

ప్రజాశక్తి-ఈపూరు



భార్యపై భర్త వేడి నూనె పోసి గాయపరిచిన ఘటన మండలంలోని కూచినపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చెవల కోటేశ్వరమ్మను పిడుగురాళ్ల కు చెందిన బొగ్గవరపు నాగరాజుతో 14 ఏళ్ల క్రితం వివాహం చేశారు. భార్యపై అను మానంతో భార్యను నాగరాజు ఇబ్బందులకు గురిచేస్తుండేవాడు. తన ఇద్దరు పిల్లలతో కోటేశ్వరమ్మ కొన్ని రోజుల క్రితం పుట్టింటికి వచ్చి ఉంటోంది. ఆదివారం కూచినపల్లిలోని శ్రీ నీలంపాటి అమ్మవారి తిరునాళ్ల వేడుక సందర్భంగా ఇక్కడికి వచ్చిన నాగరాజు భార్యతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో పిండి వంటలు చేస్తున్న కోటేశ్వరమ్మపై పొయ్యి పై ఉన్న వేడినూనె పోశాడు. దీంతో ఆమె శరీరానికి గాయాలయ్యాయి. కోటేశ్వరమ్మను ఆమె బంధువులుమెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విప్పర్ల వెంకటరావు తెలిపారు.



విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

స్థానిక రజక వాడలో రేకుల షెడ్డు వేసుకొని నివాసం ఉంటున్న ఉప్పిరెట్ల రవితేజ ఇంట్లో ఆదివారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో రెండు లక్షల విలువైన గృహోపకరణాలను దగ్ధమయ్యాయి. ప్రమాద స్థలాన్ని పోలీసులు సందర్శించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం

పెదనందిపాడు వైసిపి నాయకులు పత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఖాసిం పీరా, బాధితులకు తక్షణ సహాయంగా రూ.15,000 నగదు అందజేశారు.



కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్లలో ఎస్ఎం బాషా అధ్యక్షతన ఈ నెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతి గ్రామంలో ప్రచారం చేయాలని మండల సిపిఎం, సిపిఐ కన్వీనింగ్ కమిటీ నిర్ణయించింది. ఆదివారం సమావేశం నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు, ప్రభుత్వ సంస్థలను ఎలా దోచి పెట్టేది, మతతత్వమును ఎలా రెచ్చగొట్టేది, భారత రాజ్యాంగాన్ని ఎలా నిర్వీర్యం చేస్తున్నది క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించింది. సమావేశంలో సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సభ్యుడు బైరగాని శ్రీనివాసరావు, సిపిఐ తాడికొండ నియోజకవర్గం కార్యదర్శి ముప్పాళ్ళ శంకర్రావు, మేడికొండూరు మండల సిపిఎం కార్యదర్శి బొట్ల రామకృష్ణ, సుధాకర్‌రెడ్డి, ఎస్‌కె మీరస తదితరులు పాల్గొన్నారు



వైసిపి పట్టణ యూత్ అధ్యక్షులుగా మందా సుధీర్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణ వైసిపి యూత్ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన మందా సుదీర్ నియమితులయ్యారు. ఆదివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, సుధీర్‌కు నియామకపత్రం అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి నాయ కుడిగా పేరు సాధించుకోవాలని అన్నారు. ఏప్రిల్ 14న జరగబోయే అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు సిహెచ్ వెంకట రామారావు,మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, కౌన్సిలర్ పి.ఆనంద్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు మంద జాషువా, చల్లగుండ్ల స్వామి పాల్గొన్నారు.



తెలంగాణ మద్యాన్ని తరలిస్తుండగా అరెస్టు

ప్రజాశక్తి - మాచర్ల

తెలంగాణ ప్రాంతం నుండి అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని మాచర్ల ఎస్ఈబి పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు మద్యం సీసాలతో పాటు బుల్లెట్ వాహనంను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై మురళీకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం మాచర్ల మండలం పశువేములకు చెందినవారు అక్రమంగా తెలంగాణ మద్యం తరలిస్తుండగా పట్టుకున్నామని చెప్పారు. ఆ కేసులో నిందితుడైన మాదం చెన్నకేశవులు తప్పించుకున్నాడని తిరుగుతుండగా ఆదివారం బుల్లెట్ వాహనంపై మద్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు నాగేశ్వరరావుతో పాటు స్వాధీన పరుచుకున్న మద్యాన్ని బుల్లెట్ వాహనాన్ని కోర్టులో హాజరుపరచినట్లు తెలిపారు అతనిపై గతంలో కూడా కేసులు ఉన్నాయని తెలిపారు



ఆర్‌సిఎం చర్చి ఆవరణలో

ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-అమరావతి

మండలంలోని దిడుగు గ్రామ ప్రజల కోసం నూతనంగా నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను అత్తలూరు విచారణ గురువు మల్లవరపు శరత్‌బాబు ఆదివారం ప్రారంభించారు ఆర్‌సిఎం చర్చ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ అతి తక్కువ క్లోరైడ్ శాతంతో ఉన్న బోరు బావి నీటి నుండి ఏర్పాటు చేశారని,గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు గ్రామాల్లోని అన్ని వాటర్ ప్లాంట్ల కంటే చౌకైన ధరకు స్వచ్ఛమైన రుచికరమైన నీరుతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి - నరసరావుపేట

క్రైస్తవుల పర్వదినం ఈస్టర్ సందర్భంగా శనివారం రాత్రి నుండి చర్చిలు, ప్రార్థనా మందిరాలు కిటకిటలాడాయి. మృతి చెందిన తమ వారి కోసం శ్మశానాల వద్ద ఆదివారం ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహిం చారు. నలభై రోజుల ఉపవాస దీక్షల అనంతరం ఈస్టర్ వేడుకలు నిర్వహించి మాలధారణ విరమించారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఈస్టర్ పర్వదినాన్ని క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. సత్తెనపల్లి మండలంలో ఈస్టర్ సందర్భంగా పలు చర్చి లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈస్టర్ సందర్భంగా స్థానిక సమాధుల తోటలో మృతి చెందిన కుంటుంబసభ్యుల సమాధుల వద్ద క్యాండిల్స్ వెలిగించి పుష్పాంజలి ఘటించారు. చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థ నల్లో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ లోని ఎఫ్రా ఇన్ ప్రార్ధన మందిరములో ఈస్టర్ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కె.నాగభూషణరావు మాట్లాడారు. పాస్టర్ జె.ఎలీషాబాబు, జి.బ్రహ్మానందం సంఘ సభ్యులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-విజయపురిసౌత్

స్థానిక సాగర్ మాత దేవాలయంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారంరాత్రి నుంచే ఆలయంలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. అర్ధరాత్రి 12గంటలకు ఆలయ ప్రాంగణంలో భక్తులు క్రొవ్వత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా దివ్యబలిపూజా కార్యక్రమంలోఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ భక్తులనుద్దేశించిప్రసంగించారు. ఈ వేడుకలలో ఆలయ పెద్దలు డి ఇన్నారెడ్డి, ఎం మరియదాసు, జెక్కిరెడ్డి చిన్నపరెడ్డి,శౌర్రాజు, శౌరిబాబు, కట్టా రాజు, చందు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ అరెస్ట్‌ను ఖండించిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అరెస్ట్ ను ఖండిస్తూ ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే నంబూరి అవినీతిని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటిని అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. పెద్దకూరపాడులో వైసీపీ నేతలు చెప్పిందే పోలీసులకు వేదంలా మారిందన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ రఫీ , పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కోట నాగ సుధీర్, నియోజకవర్గ ఐ టి డి పి అధ్యక్షులు అడుసుమల్లి వెంకట అప్పారావు, బిసి సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ వద్ద నేడు నిరసన

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెరిగిన విద్యుత్ చార్జీలకు పెదకూరపాడు గ్రామంలోని సబ్ స్టేషన్ దగ్గర సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టినట్లు అని మండలం టిడిపి అధ్యక్షులు రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు పెదకూరపాడు ఇంచార్జ్ డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

పలువురికి యరపతినేని పరామర్శ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



పట్టణంలోని ఓ వారపత్రిక ఎడిటర్ పల్నాడు సైదా భార్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. సైదా కుటుంబాన్ని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా ఉంటామని అన్నారు.. అనంతరం సైదా కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.

మాజీ కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ

పిడుగురాళ్ల పట్టణంలో ఇటీవల అనారోగ్య కారణాలతో చనిపోయిన 22వ వార్డు మాజీ కౌన్సిలర్ పొట్లూరి అప్పారావు యరపతినేని శ్రీనివాసరావు పరా మర్శించారు. అప్పారావు కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

చిరు వ్యాపారులకు షాపులు కేటాయించండి

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని నరసరావుపేట రోడ్డు లోని ఎన్ఎస్పి స్థలంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లో చిరు వ్యాపారులకు షాపులు కేటాయించాలని సిపిఎం నాయకులు కె.హనుమంత్ రెడ్డి, బొంకూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఎన్ఎస్పి స్థలంలో వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం కల్పిస్తామని ఖాళీ చేయించిన పాలకులు , అధికారులు వాగ్దానాన్ని మరిచి అన్యాయం చేశారని ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్లో బాధితులకు షాపులు కేటాయించాలన్నారు. ఎన్ఎస్పి క్వార్టర్స్ లో నివాసితులను బలవంతంగా ఖాళీ చేయించి అక్రమంగా క్వార్టర్స్ ను నాడు కూల్చివేశారని వారికి వెంటనే ప్రత్యా మ్నాయంగా ఎన్ఎస్పీ కాలనీలో స్థలం కేటాయించి వాటర్ ను నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్ఎస్పి స్థలాన్ని రెవెన్యూ ద్వారా మున్సిపాలిటీకి బదలాయిస్తూ నాటి టిడిపి ప్రభుత్వంలో చేసిన 146 జీవో ప్రకారం ఆ భూమిలో ఏడి అగ్రికల్చర్, వెలుగు ఆఫీస్, ఎక్సైజ్ స్టేషన్, రైతు బజార్, లైబ్రరీ, పోలీస్ కోటర్స్, షాదీ ఖాన,షాపింగ్ కాంప్లెక్స్, చాపల మార్కెట్, ఇండోర్ స్టేడియం, అవుట్డోర్ స్టేడియం, ఆడిటోరియ, టిటిడి కళ్యాణ మండపం, పార్కు, వాకింగ్ ట్రాక్ ఇతర15 ప్రభుత్వ ఆఫీసులను నిర్మించాలి తప్ప భిన్నంగా వ్యవహరించొద్దని అన్నారు. ఒక్కొక్క షాపు నకు రూ. 14 లక్షలు గుడ్ విల్లు చెల్లించడం సామాన్య చిరు వ్యాపారులకు సాధ్యం కాదని, ప్రభుత్వమే షాపులు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు హనుమంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు

స్పిన్నింగ్ మిల్లులో ఉచిత వైద్య శిబిరం



ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రోటరీ క్లబ్ ఆఫ్,గీతా మల్టీ హాస్పిటల్, సంయుక్త ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ళ రాయని స్పిన్నింగ్ మిల్లు ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు . ఈ సందర్భంగా గీతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డాక్టర్ గీతా హాసంతి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు ఆదర్శనీయమన్నారు. విషజ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో ఇలాంటి వైద్య శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. 123 మంది స్పిన్నింగ్ మిల్లు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్య క్రమంలో స్పిన్నింగ్ మిల్లు ఎండి అరవింద్, జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్, రోటరీ జిల్లా సమన్వయకర్త బి.నాగసాయి ప్రసాద్, అధ్యక్షులు పి.మహేష్బాబు, ట్రెజరర్ స్వామినాథన్ బాలసుబ్ర హ్మణ్యం, డైరెక్టర్ ఎం.సాంబ శివరావు, టి.వెంకటేష్, హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అనీలారెడ్డి, పారా మెడికల్ సిబ్బంది గోవర్ధన్, దినేష్, శైలజ, మధులత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటిని విడుదల చేయండి

ప్రజాశక్తి-పెదకూరపాడు

అమరావతి మేజర్కు సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలని పెదకూరపాడు మండల టిడిపి అధ్యక్షులు రమేశ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెదకూరపాడు మండలంలోని కొన్ని గ్రామాల్లో కాలువల్లో నీరు రాక మిరప పంట ఎండిపోయే పరిస్థితి నెలకొందని,. రేటు అనుకూలంగా ఉండటం రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టడము జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పైరు పచ్చి కాయలతో ఏపుగా ఉన్న సమయంలో కాలువలకు నీరు ఆపడంతో పైరు ఎండిపోయి మిరప రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. నీరు ఇవ్వని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.


మండల విద్యాశాఖాధికారిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా జిఎంఆర్ పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-ముప్పాళ్ల


మండలంలోని నార్నెపాడులోని జీఎంఆర్ మెమోరియల్ పబ్లిక్ స్కూల్ 24వ వార్షికోత్సవ వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఒంగోలు రాజు, ఎఎమ్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ మోహనరావు,ప్రైవేటు పాఠశాలల జిల్లా సెక్రటరీ నాగిరెడ్డి,ముప్పాళ్ల ఎస్ఐ పట్టాభిరామయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఒంగోలు రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి అంకితభావంతో, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గోవిందు శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఒక మంచి ఆశయంతో విద్యార్థులను తీర్చిదిద్దాలనే ఆలోచనతో పాఠశాలను నడుపు తున్నానని అన్నారు.అనంతరం వచ్చిన అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హుస్సేన్, విజయ లక్ష్మి, మస్తానమ్మ,కిరణ్ కుమార్, వెంకటలక్ష్మి, విశాలక్షి, సుల్తానా, ప్రసన్న, జయశ్రీ, మాదవి,ఉమేరా బేగం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలో సంతగుడిపాడులో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరమునకు విశేష స్పందన లభించింది. ప్రతి నెలా నిర్వహించే మెడికల్ క్యాంప్లో భాగంగా నరసరావుపేటకు చెందిన స్కందన్ నేత్రాలయ వైద్యులు డాక్టర్ వై.ఫణీంద్రరెడ్డి పాల్గొని ఆదివారం వైద్యసేవలు అందించారు. ఈ వైద్యశిబిరములో గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన 120 మందికి నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కొంతమందికి కంటి పరీక్షలు నిర్వహించారు.వైద్యసేవలు అందించిన డాక్టర్ ఫణీంద్రరెడ్డిని ,గ్రామానికి చెందిన వైద్యులు డాక్టర్ కోసూరు సుబ్బారావును మెడికల్ క్యాంప్ నిర్వహణ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెడికల్ క్యాంప్ నిర్వహణ కమిటీ సభ్యులు మామిళ్ళపల్లి ఆదిబాబు, బండారు పల్లి నాగేశ్వరరావు, ఆకుల నాగేశ్వరరావు, కోసూరు నాగేశ్వరరావు, అచ్చుల సుబ్బారావు, మోదుగుల కొండలు, ఎలికా శివన్నారాయణ,గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





గొర్రెపాటి లీలాకుమారికి మాజీ ఎమ్మెల్యే వైవి నివాళి

ప్రజాశక్తి-సత్తెనపల్లి


స్థానిక నాగార్జుననగర్కు చెందిన నరసరావుపేట సి.టి.ఓ ఆఫీసు ఉద్యోగి గొర్రెపాటి సుధాకర్ తల్లి గొర్రెపాటి లీలాకుమారి(77) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. బంధువులు, పార్టీ నాయకులు సమాచారంతో సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు ఆదివారం సుధాకర్ స్వగృహంలో లీలాకుమారి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు. వైవి ఆంజ నేయులు వెంట పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు ఉన్నారు. లీల కుమారి పార్థివ దేహాన్ని బంధువులు మిత్రులు సందర్శించి నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియలు ఆదివారం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మా పొలాన్ని ఆక్రమించి వేధిస్తున్నారు

పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీకి ఫిర్యాదు

ప్రజాశక్తి - వినుకొండ

తమ పొలాన్ని ఆక్రమించి వేధిస్తున్నారని నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన మేకల ఏడుకొండలు దంపతులు ఆదివారం పల్నాడు జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు పెద్దీటి పొలేష్ను కలిసి ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు.తమ గ్రామానికి చెందిన వీరమాసు గాలెయ్య, చుండూరి వసుంధర దేవి,ఆశా, రవి కుమార్, సాయి రోహిత్ చౌదరి, చుండూరి మణిదీప్ మరియు కోనేరు శివాజీ అను వారు తమకు గ్రామ.డి. సర్వే నెం. 488 ,489 లలో గల 10 ఎకరాలను ఆక్రమించి, తప్పుడు ధ్రువ పత్రాల తో రిజిస్ట్రేషన్ చేయించుకొని తమను పొలానికి రాని వ్వకుండా అడ్డుకుంటూ వేధింపులకు గురిచేస్తున్నారని, 'ఇంకో సారి పొలానికి వస్తే చంపి పూడ్చిపెడతామంటున్నారు' అని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. తమను కాపాడాలంటూ బాధితుడి భార్య కన్నీరు మున్నీరుగా విలపించారు. తమ పొలాన్ని తమకు ఇప్పించాలని వేడుకున్నారు. తమకు న్యాయం జరిగేలాగా చూడాలని కోరారు. సమస్యను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయడు దృష్టికి తీసుకెళ్లి, జిల్లా కలెక్టర్ ద్వారా న్యాయం జరిగేలా కృషి చేస్తానని, ధైర్యంగా ఉండాలని పొలేష్ వారికి భరోసా యిచ్చారు.



సమస్యలను ధైర్యంగా చెప్పండి

- నరసరావుపేట, ముప్పాళ్ల, ఈపూరులలో పోలీస్ అధికారుల పల్లెనిద్ర
- వివాదాలకు దూరంగా ఉండాలని సూచన

ప్రజాశక్తి - నరసరావుపేట

స్థానిక 23వ వార్డులో నెలకొన్న సమస్యలను తెలుసు కొని, వీటిపై సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరించేం దుకే వార్డు నిద్ర చేపట్టినట్లు ఒకట వ పట్టణ సిఐ అశోక్ కుమార్ తెలిపారు. 23వ వార్డు లోని కాశీరత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం రాత్రి ఆయన బస చేశారు. ముందుగా వార్డు లోని ప్రజలతో,నాయకులతో సమా వేశం ఏర్పాటు చేసి ఇక్కడి సమస్యలతో పాటు వారి వ్యక్తిగత సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను ధైర్యంగా చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్ పూనూరి కోటిరెడ్డి, పెద్దలు కె.కోటిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదలలో శనివారం రాత్రి ఎస్ఐ పట్టాభి రామయ్య తన సిబ్బందితో కలిసి పల్లె నిద్ర చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలు చైతన్యవంతులై పోలీసులకు సహకరించాలని కోరారు. కొన్ని సమస్యాత్మకమైన గ్రామాల్లో అలజడులు సృష్టించే వారిని అదుపు చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. క్షణికావేశంతో ఒకరినొకరు ద్వేషించుకుంటూ దాడులకు ప్రతిదాడులకు దిగడం మంచి పద్ధతి కాదని, ఇటువంటి గొడవలను ప్రేరేపించే వారిని ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాశక్తి-ఈపూరు

వివాదాలకు దూరంగా ఉండాలని ఎస్సై విప్పర్ల వెంకట్రావు అన్నారు. మండలంలోని ఇనిమెళ్ళలో శనివారం రాత్రి పల్లెనిద్ర చేశారు. ముందుగా గ్రామస్తులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వివాదాలకు దూరంగా ఉండాలని, రాజకీయాలకు అతీతంగా ఐక్యమత్యంగా ఉండటం ద్వారా గ్రామం అభివృద్ధి చెందడంతో పాటు ప్రశాంతమైన వాతావరణం ఉంటుందన్నారు. వివాదాల ద్వారా కుటుంబాలు చిన్నా భిన్నం అవుతాయన్నారు. ఏవైనా సమ స్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తేవాలని గ్రామస్థులకు సూచించారు.


నరసరావుపేటలో


ముప్పాళ్లలో..


ఈపూరులో..

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా
ప్రచారానికి ప్రణాళిక

- 14 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో ప్రచారం
- సమావేశాల్లో సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపు



గుంటూరు

ప్రజాశక్తి - గుంటూరు

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజల్లో ప్రచారం చేసేందుకు సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 14-30 తేదీల్లో గుంటూరు నగరంలో విస్తృత ప్రచారాన్ని జయప్రదం చేయాలని ఆయా పార్టీల నగర కార్యదర్శులు కె.నళినికాంత్, కె.మాల్యాద్రి పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రచారంపై కార్యాచరణను సిపిఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో రూపొందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలు, కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. ఈ అంశాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి గుంటూరు నగరంలో వివిధ పేటల్లో సభలు నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎ.అరుణ్ కుమార్, అంజిబాబు, సిహెచ్.మరియదాసు పాల్గొన్నారు. **మంగళగిరి:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14-30వ తేదీ వరకు మంగళగిరిలో ప్రచార బేరి నిర్వహిస్తున్నట్లుగా నాయకులు తెలిపారు. ఆదివారం మంగళగిరి సీపీఐ కార్యాలయంలో జరిగిన ఇరు పార్టీల సమావేశంలో సిపిఎం, సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఈనెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళగిరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ప్రచార బేరి కార్యక్రమం మొదలవుతుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. బిజెపి తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని, కులాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తుందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి బిజెపి తీవ్రంగా నష్టపరిచిందని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. బాలకృష్ణ, సిపిఎం పట్నం నాయకులు ఎస్. గణేష్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజవర్గ నాయకులు జాలాది జాన్ బాబు, కంచర్ల కాశయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. **మేడికొండూరు :** మండలంలోని పేరేచర్లలో ఎస్ఎం భాషా అధ్యక్షతన సిపిఎం, సిపిఐ నాయకుల సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు. . ఈ సందర్భంగా ప్రధాని మోడీ, అమీషా, అదాని, అంబానీ కార్పోరేట్ శక్తులకు, ప్రభుత్వ సంస్థలను దోచి పెట్టే విధానాలూ, మతతత్వమును విధానాలూ ,భారత రాజ్యాంగాన్ని ఎలా నిర్వీర్యం చేస్తున్నది క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు మండల ప్రచారం ప్రతి గ్రామంలో చేయాలని మండల సిపిఎం ,సిపిఐ కన్వీనింగ్ కమిటీ నిర్ణయించారు. సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సభ్యుడు బైరగాని శ్రీనివాసరావు, సిపిఐ తాడికొండ నియోజకవర్గం కార్యదర్శి ముప్పాళ్ళ శంకర్రావు, మేడికొండూరు మండల సిపిఎం కార్యదర్శి బొట్ల రామకృష్ణ, సుధాకర్ రెడ్డి ,ఎస్ కే మీరస పాల్గొన్నారు.


మంగళగిరి


మేడికొండూరు

కెఎల్‌యుకు గ్రీన్ ర్యాంకింగ్స్‌లో ఎ ప్లస్ ప్లస్ గ్రేడ్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం ఇటీవల జరిగిన ది గ్రీన్ ర్యాంకింగ్స్ 2023లో ప్లాటినం బ్యాండ్ ఎ ప్లస్ ప్లస్ గ్రేడ్‌ను అందుకుంది. ఈ సందర్భంగా కెఎల్‌యు ప్లానింగ్ ప్రజలకు అభివృద్ధి డీన్ డాక్టర్ వి.రాజేష్ ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో సంపూర్ణ విద్యను అందించడానికి నిరంతర కృషి చేస్తున్న తమ విశ్వవిద్యాలయంలో ఎటువంటి కాలుష్యం లేని ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొని ఉన్న కారణంగా తమ విశ్వవిద్యాలయానికి ఎ ప్లస్ ప్లస్ గ్రేడ్ వచ్చిందన్నారు. ఆర్ వరల్డ్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ బోర్డు చేసిన సర్వేలో కెఎల్ విశ్వవిద్యాలయంలోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ విధానాన్ని అభినందించినట్లు తెలిపారు. ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ ఇండియా గ్రీన్ ర్యాంకింగ్స్ 2023లో కెఎల్ యును గుర్తించిందన్నారు. ఎస్ఐఐ గ్రీన్ ర్యాంకింగ్స్ 2023 యొక్క పరిమితులు మరియు సూచికలు;మౌలిక సదుపాయాలు ,నిర్వహణ, పరిరక్షణ, వినియోగం, ఉత్పత్తి, వనరుల వినియోగం నీరు, వ్యర్థాలు, నీటిని రీసైక్లింగ్ ద్వారా వాడుకోవడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కెఎల్ విశ్వవిద్యాలయానికి ఈ గ్రేడు ఇచ్చినట్లు తెలిపారు.గ్రీన్ ర్యాంకింగ్ కోసం అనేక విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలు పోటి పడగా కెఎల్‌యుకు ఎ ప్లస్ ప్లస్ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు , ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం డీన్ డాక్టర్ వి. రాజేష్, అసోసియేట్ డీన్ శ్రీ కె.జె బ్రహ్మ చారి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.


wiranking.com

SUSTAINABLE INSTITUTIONS OF INDIA
GREEN RANKINGS 2023

Certificate of Excellence

IN PURSUIT OF EXCELLENCE TOWARDS PRACTICING SUSTAINABLE EDUCATION, THIS CERTIFICATE IS AWARDED TO

KONERU LAKSHMAIAH EDUCATION FOUNDATION
(DEEMED TO BE UNIVERSITY)

Institutional Grade : A++
Institutional Band / Category : Platinum

R World Institutional RANKING

Executive President

30 March 2023

మంచి ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-గుంటూరు

మంచి ఆహారపు అలవాట్లు, జీవన విధానాలతో షుగరు, బిపి, థైరాయిడ్ సమస్యలను అధిగమించవచ్చని ఎండో క్రేనాలజిస్ట్ డాక్టర్ పి. పద్మలత అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం షుగర్, బిపి, థైరాయిడ్ సమస్యలపై అవగాహన ఆధ్వర్యంలో ఆరోగ్యసభ నిర్వహించారు. ఈ సభలో .పద్మలత మాట్లాడుతూ రక్తంలో గ్లూకోజ్ శాతం ఎక్కువగా ఉంటే ఆ స్తితిని షుగర్ వ్యాధిగా పరిగణిస్తామన్నారు. పాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తి సరిగా లేకపోవడంతో రక్తంలో గ్లూకోజ్ శక్తిగా మారకుండా గ్లూకోజ్ రూపంలో ఉండి అది రక్తం ద్వారా అన్ని అవయవాలకు రక్తనాళాల ద్వారా సరఫరా అయ్యి రక్తనాళాల లోపలి పొరలు దెబ్బతిని అనారోగ్యానికి గురౌవుతారని తెలిపారు. షుగర్, రక్తపోటు, రెండూ ఒక దానితో ఒకటి అంతర్గత సంబంధాలు కలిగి ఉంటాయని, ఒకటి వస్తే రెండోవది త్వరగా రావడానికి ఎక్కువ అవకాశం ఉంటుదన్నారు. షుగర్ వ్యాధికి ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడమే కారణమన్నారు. జన్యాపరంగా, వంశపారంపర్యంగా కూడా షుగర్ వ్యాధి సంక్రమిస్తుందని చెప్పారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు వారి చదువులపై శ్రద్ధ చూపినంతగా వారి శారీరకశ్రమ(వ్యాయామం) గురించి ఆలోచించట్లేదని, అందువల్ల కూడా నేటి జనరేషన్‌లో 18 ఏళ్ల నుండే షుగర్ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. మానసిక ఒత్తిడి కూడా హార్మోన్ల సమతుల్యం దెబ్బతీసి షుగర్ వ్యాధికి కారణం అవుతుందని, ఈ షుగర్, బిపి వల్ల శరీరంలో నరాలు కుంచించుకు పోవడం, నరాలలో అడ్డంకులు ఏర్పడటం లాంటి సమస్యలు ఉత్పన్నమౌతున్నాయని తెలిపారు. ఆ నరాలు కంటికి సంబందించినవైతే కంటిచూపు మందగిస్తుందని, గుండెకు సంబంధించినవైతే గుండెపోటు వస్తుందన్నారు. మెదడుకు సంబంధించినవై పక్షవాతం వస్తుందని వివరించారు. మానసిక ఒత్తిడి వలన బిపి వస్తుందని, షుగర్ వ్యాధి ఉన్నవారికి కూడా బిపి వస్తుందని ఈ రక్తపోటు ఎక్కువగా ఉంటే రక్తం ప్రవహించే వేగం పెరిగి గుండెపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ సరైన ఆహార అలవాట్లు చేసుకొని, ప్రతి రోజూ వ్యాయామం చేయాలని సూచించారు.



మాట్లాడుతున్న డాక్టర్ పద్మావతి


బసవయ్యను, వక్తలను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

రంగస్థల కళాకారుడు బసవయ్యకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శక పురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి శనివారం, ఆదివారం నిర్వహించే ఎన్‌టిఆర్ జీవితంపై నిర్వహించే సదస్సును పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో ఆదివారం నిర్వహించారు. ఉత్సవాల్లో రోజుకొక కళాకారులను సన్మానించే కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు తోట బసవయ్యను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించి ఎన్‌టిఆర్ జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో వక్తలు వసుధ బసవేశ్వరరావు, చందు సాయిబాబు ప్రజాజీవితంలో ఎన్‌టిఆర్ పారదర్శకత అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం వక్తలను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యమ్మ నేత్రదానం.. మహాభాగ్యం..

ప్రజాశక్తి -పెదనందిపాడు రూరల్

పెదనందిపాడులో గతంలో పత్రిక విలేకరిగా పనిచేసిన వెలిశెట్టి రమణ తల్లి భాగ్యమ్మ (80)ఆదివారం మృతి చెందారు. వారు గతంలో శంకర్ కంటి ఆసుపత్రి వారికి తమ నేత్రాలను దానం చేసి ఉండటం వలన ఆదివారం శంకర కంటి ఆసుపత్రి నుండి వచ్చిన డాక్టర్ వి.సోనాలి భాగ్యమ్మ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాగ్యమ్మ తన నేత్రాలను దానం చేయటం వలన మరొకరికి చూపు కల్పించిందని, ఆమె దానం మహాభాగ్యమని కొనియాడారు. నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని తమ నేత్రాలను దానం చేయాలని సూచించారు. వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భాగ్యమ్మ మృతదేహానికి సోమవారం అంత్య క్రియలు జరగనున్నట్లు కుమారుడు రమణ తెలిపారు.


భాగ్యమ్మ (ఫైల్)


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

యర్రబాలేనికి నేడు రానున్న కంచి పీఠాధిపతి

మంగళగిరి రూరల్

కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి సోమవారం సాయంత్రం 5గంటలకు మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం శ్రీనగర్ కాలనీ లక్ష్మీ సూర్యా ఎస్టేట్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరవుతారని కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు శంకర విజయేంద్ర సరస్వతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక కమిటీ సభ్యులు డాక్టర్ విష్ణుబట్ల సుబ్రహ్మణ్యం సలక్షణ ఘనపాటి, జి కామేశ్వర శర్మ, నటరాజ శర్మ, హరి నారాయణ, రాధాకృష్ణ, నరసింహారావు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు జాతి ఎడ్లను కాపాడుకుందాం

ప్రజాశక్తి - మాచర్ల

మన రాష్ట్రానికి చెందిన ఒంగోలు జాతి ఎడ్లు ప్రపంచ ప్రఖ్యాతిగాంచినవని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. మాచర్ల లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా ప్రభుత్వ విప్,మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఎద్దుల పోటీలకు ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు. ఎడ్ల పోటీలను ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం బ్రెజిల్ దేశం ఒంగోలు జాతి సీడ్‌ను అభివృద్ధి చేస్తున్నదని అన్నారు. ఆ జాతి పశువులను కాపాడుకోవడంలో మనం వెనుకబడ్డామని అన్నారు. ఒంగోలు జాతి పశు సంపదను కాపాడుకోవాలని, అందు కోసం ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పాలనపై ఆయన ప్రశంసలు కురి పించారు.

ప్రభుత్వం నుండి అత్యధిక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గన్ని అభివృ ద్ధి పథంలో నడుపుతున్నారని పిన్నెలిని కొని యాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్ నర్సిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డి ,యువజన సంఘం అధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ పాల్గొన్నారు.



ఎడ్ల పందేలను ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



సువర్ణ కుటీర్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన సినీ హాస్యనటుడు రఘుబాబు

ప్రజాశక్తి-నరసరావుపేట

సువర్ణ కుటీర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణానికి అతి చేరువలో రొంపిచర్ల మండలం అన్నవరంలో 17వ వెంచర్‌గా ప్రారంభించారు. సువర్ణ కుటీర్ వెంచర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు సినీ ఆర్టిస్ట్, కమెడియన్ రఘుబాబు ఆదివారం బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లా కేంద్రం నరస రావుపేట పట్టణానికి అతి సమీపంలో గేటెడ్ కమ్యూనిటీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిటిసిపి అప్రూ వల్ తోపాటు ప్రభుత్వ పరంగా అన్ని అనుమతులతో ప్లాట్లు అమ్మకాలు నిర్వ హిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మర్రి సత్యనారా యణ, జె. రాంబాబు, కడియాల రమేష్ బాబు, మారం ఆదినారాయణ, సింగం యోగాంజనేయ శర్మ కనుమూరి బాజీ చౌదరి నాతాని వెంక టేశ్వర్లు కోమటినేని నాసరయ్య శ్రీకాంత్ రెడ్డి రాఘవరావు అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట విచ్చేసిన రఘుబాబు శారదాంబ జ్యువెలర్స్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను కూడా ఆయన సందర్శించారు.

కిస్నా వజ్రాభరణాల ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నరసరావుపేట

శారదాంబ జ్యూయలర్స్ ఆధ్వర్యంలో కిస్నా బ్రాండ్ గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయ డం పల్నాడు జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎగ్జి బిషన్ ను పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ తో కలిసి ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా డుతూ పల్నాడు జిల్లాలో బంగారు, వెండి, వజ్రాభరణాల వ్యాపార రంగంలో నలభై ఏళ్ల సుదీర్ఘ అనుభవం, నమ్మకం గడించి కస్టమర్లకు నాణ్య మైన ఆభర ణాలను అందిస్తున్నా రన్నారు. నరసరావుపేటలో ఇలాంటి ఎగ్జిబిషన్లు మరిన్ని నిర్వహించాలని అన్నారు. ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన ఎన్. సుబ్బ రాయ గుప్తా, రూపేష్ గుప్తా, రాందేవ్ గుప్తాలను ఎమ్మెల్యే అభినం దించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్య క్రమం లో ప్రముఖ వ్యాపాం వేత్త ప్రవల్లిక సత్యం, చిన్ని వెంకట శ్రీనివాసరావు, కె.భాస్కం రెడ్డి, సాధు సుబ్బారావు, పొట్టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ఐక్య ఉద్యమాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి



సత్తెనపల్లినియోజవర్గ ప్రజాసమస్యలపై సమిష్టి ఉద్య మాలు చేద్దామని సిపిఐ నేతలకు టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు, సూచించారు .ఆదివారం సత్తెనపల్లి సిపిఐ కార్యా లయానికి విచ్చేసిన వై వి సిపిఐ పార్టీ, అనుబంధసంఘాల నాయకులతో ఆత్మీయ సమా వేశంలో పలు అంశాలపై ఇరు పార్టీ నేతలు చర్చించారు. రాజకీయాలకు అతీతంగా సత్తెనపల్లినియోజక వర్గ సమస్యలపై ఈనెల 14 నుండి వామపక్షాలు చేపడు తున్న పాదయాత్రకు ఈ సందర్భంగా వైవి సంఘీభావం ప్రకటించారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్య వర్గ సభ్యులు, నరిశేటి వేణుగోపాల్, నియోజకవర్గం కార్య దర్శి, పి. ఇర్మియా, ఏఐటీయూసి సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు, కంబాల. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - రెంటచింతల



అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను పార దర్శకంగా అందిసున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రెంట చింతలలో చేపట్టిన 'జగనన్నే మా భవి ష్యత్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వార్డ్ మెంబర్ లతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లారు. ప్రభుత్వం నుంచి వారికి చేకూరిన లబ్ధిని వివరించారు. ఇంటి యజమాని అను మతితో స్టిక్కర్లు అంటించారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు పురపాలక సంఘం అధికారులు చేస్తున్న కృషికి పట్టణ ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించే నిమిత్తం ఆదివారం స్థానిక 20వ వార్డులో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పారి శుద్ధ్య పనుల నిర్వహణలో లోపాలు ఉన్న ప్రాంతాల్లో సరి చేయాలని సం బంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం, 'మా భవిష్యత్ నువ్వే జగనన్న' కార్యక్రమంలో భాగంగా అదే వార్డులో ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికించారు. **పిడుగురాళ్ల:**పట్టణంలోని పలు వార్డులలో 'జగనన్నే మా భవిష్యత్తు' వైసిపి నాయకులు నిర్వ హించారు. కార్యక్రమంలో భాగంగా గృహసారథులు వాలంటీర్లు కౌన్సిలర్లు పట్టణంలోని ప్రతి వార్డులోని ప్రతీ ఇంటికి వెళ్లి ఆ ఇంటికి చేకూరిన ప్రభుత్వ పథకాలు లబ్ధి గురించి ప్రజలకు వివరించారు.**విజయపురిసౌత్:** మాచర్ల మండల పరిధిలోని చింతలతండాలో 'జగనన్నే మా భవిష్యత్'ను మండల సచి వాలయాల కన్వీనర్ శేరెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయనవెంట సర్పంచ్ శ్రీను నాయక్, ఉప సర్పంచ్, వైసిపి నాయకులు గంగుభాయ్ పలువురున్నారు.**నూజెండ్ల:** మండలం లోని వివిధ గ్రామ సచివాలయం పరిధిలోగల పుచ్చనూతల, ములకలూరు , మారెళ్ళ వారి పాలెం,,తదితర గ్రామాల్లో 'జగనన్నే మా నమ్మకం' కార్యక్రమాలు నిర్వహించారు, రవ్వ వరం సచి వాలయం పరిధిలోని రాముడుపాలెం తండాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నూజెండ్ల మండలం సచివాలయాల కన్వీనర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం బాల్రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి,ఎంపీపీ మేడమ్ జయరామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రమేష్, సర్పంచ్ మూడవత్ శ్రావణి నాగరాజు , కాలయ్య, కొట్టేసుబ్బారావు, ప డిగపాటి వెంకటరెడ్డి, సొసైటీ చైర్ పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, ములకలూరు సర్పంచ్ కంచర్ల బాబు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండలంలోని జలాలుపురంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలతో ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్యే ఎన్.శంకరావు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. అనంతరం అబ్బు రాజుపాలెం గ్రామంలో 'మా నమ్మకం జగన్ 'కార్యక్రమంలో పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహిస్తున్న పాఠశాలల్లో, కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను అర్హులైన అభ్యర్థులు ఈనెల 24వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నాగార్జునసాగర్ ఏపీ ఆర్జేసీ ప్రిన్సిపల్ రంగాచార్యులు ఆదివారం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన అభ్యర్థులు 5 వ తరగతిలో చేరుటకు 6, 7, 8 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవాలన్నారు. అలాగే ఇంటర్మీడియట్, డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు హెచ్టిటిపిఎస్://ఏపీఆర్ఎస్. ఏపీసీఫ్ఎస్-ఎస్.ఇన్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవా లన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వచ్చేనెల 20వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించ నున్నట్లు తెలిపారు.


నియామకపత్రాలు అందజేత

ప్రజాశక్తి - వినుకొండ

జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంక టేశ్వరరావు ఆదేశాల మేరకు శావల్యాపురం మండల కమిటీకి నియమితులైన సభ్యులకు ఆదివారం నియామక పత్రాలను అందజేశారు. నియోజకవర్గ నాయకులు కె.నాగశ్రీను రాయల్ ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.

జిఓ146 ప్రకారం నిర్మాణాలు జరపండి : జివి ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ



భావితరాలను దష్టిలో ఉంచుకొని ఎన్ ఎస్పి స్థలంలో అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం నాడు తీసుకువచ్చిన జిఓ 146 ప్రకారం నిర్మాణాలు జరగాలని, ప్రస్తుతం నిర్మించనున్న మల్టీప్లెక్స్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలను టిడిపి వ్యతిరేకిస్తోందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి ఆధ్వర్యంలో సోమవారం వినుకొండ మునిసిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు.టిడిపి హయాంలో ఎన్ఎస్‌పి స్థలం 21.22 ఎకరాలు పట్టణ అభివృద్ధికి, ప్రజా ప్రయోజనాల కోసం మున్సిపాలిటీకి అప్పగించడం జరిగిందన్నారు. ఇందులో షాదీ ఖానా, ఆడిటోరియం, పార్క్, స్టేడియం, టిటిడి కళ్యాణ మండపం, మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి తీర్మానిస్తూ ఈ జీవో తీసుకువచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఈ జీవో కు భిన్నంగా వ్యవహరిస్తున్నారని, ప్రజాప్రయోజనాలను పక్కనపెట్టి మల్టిపుల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి రూ.14 లక్షల గుడ్ విల్ వసూలు చేసేందుకు మున్సిపాలిటీ సిద్ధమైందని విమర్శించారు. ఈ ప్రయత్నాన్ని టిడిపి తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో టిడిపి పట్టణ పార్టీ అధ్య క్షులు పివి సురేష్ బాబు, షమీంఖాన్, పి.పూర్ణ, మురళి యాదవ్, పి.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



'ఇఫ్తార్' ప్రజల ఐక్యతకు చిహ్నం

ప్రజాశక్తి-నరసరావుపేట

ఇఫ్తార్ విందు ప్రజల ఐక్యతకు చిహ్నమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదల వాడ అరవిందబాబు అన్నారు.పట్టణంలోని 4వ వార్డ్ మార్కెట్ సెంటర్‌లో నిమ్మకాయల బాజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం కుల, మతాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతకు చిహ్నం అని అన్నారు.ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో ముస్లింలతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండపై దాహం కేకలు!

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని సలాం హోటల్ సెంటర్ బాల వెంకయ్య ఇళ్ల వద్ద కొండపైన బోరు పంపు పని చేయకపోవడంతో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే ఇలాంటి పరిస్థితి వచ్చిందని, మే నెలలో ఎలాంటి పరిస్థితితులు ఎదురౌవుతాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొండపై సుమారు వంద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. కొండపై నుంచి కిందకు దిగి తాగునీరు తీసుకెళ్తున్నామని, పంపు మరమ్మతులు కాని, పైపులైను ద్వారా తాగునీరు కాని అందించాలని పేదలు కోరుతున్నారు. వేసవి ముదిరి మే నెలలో నీటి కష్టాలు మరింత పెరిగే అవకాశముందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్కనే ఉన్న వడ్డెర క్వారీ ప్రాంతంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని, అనేకసార్లు బోరు పంపు వేయాలని అధికారులను అడిగినా స్పందించలేదని వడ్డెర క్వారీ వాసులు చెబుతున్నారు. ఇటీవల ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. నీటి కోసం పడుతున్న ఇబ్బందులను స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే పైపులైన్లు వేసి నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నెల రోజులు గడిచినా సమస్య పరిష్కారం కాలేదని పేదలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం రెండంగులాల పైపులు ఆ ప్రాంతంలో పరిచి వెళ్లారని, మరల దాని ఊసేలేదని వాపోతున్నారు. తమకు నీటి కష్టాలు ఎప్పుడు తీరుతాయో, తాగునీరు తమ ఇంటి ముందుకు ఎప్పుడు వస్తుందోనని స్థానికులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన బాల వెంకయ్య ప్రాంతంలోని కొండ ప్రాంతంతో పాటు పక్కనే ఉన్న వడ్డెర క్వారీ పేదలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

- **పని చేయని చేతి పంపులతో అవస్థలు**
- **తాగునీరు అందించాలని స్థానికుల ఆవేదన**



పని చేయని చేతి పంపు



వృద్ధులకు వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి: మహ్మద్‌ఖాన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రూరల్ గ్రామం తేలప్రోలులో ఆదివారం వృద్దులకు నూతన వస్త్రాలు, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పొల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు బాలేఖాన్, అమీన్‌ఖాన్, రఫీఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ ఎ. జయలక్ష్మి, ఫజల్‌ఖాన్, గాలిబ్‌ఖాన్, రియాజ్‌ఖాన్, జలునిఖాన్ పాల్గొన్నారు.


చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన అన్నదాత సుఖీభవ సంస్థ ఆధ్వర్యంలో బోస్‌రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పట్టణ ఒన్‌టౌన్ సిఐ కె.చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. సంస్థ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుర్రా శ్రీనివాసరావు, జివి నారాయణ, కె.శ్రీనివాసరావు, టి.పోతురాజు, ఎంవి రఘునాథరావు, వి.ప్రసాద్, బాలు నాయక్ పాల్గొన్నారు. **తుళ్లూరు :** రాజధానిలోని లింగాయపాలెం వద్ద సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన చలివేంద్రం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్, బోరుపాలెం గ్రామానికి చెందిన మెండెం కోటేశ్వరరావుల సొంత ఖర్చుతో ఆదివారం చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చేందుకు గతేడాది వేసవి కాలంలోనూ లింగాయపాలెం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. విజయవాడ,తుళ్లూరు ఇతర ప్రాంతాల నుంచి రాజధానికి వివిధ పనుల నిమిత్తం వచ్చేవారికి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



తెనాలిలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సిఐ కె. చంద్రశేఖర్



కోస్తా ఆంధ్ర పద్మశాలి సంఘం ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షులుగా వంశీ

ప్రజాశక్తి-మంగళగిరి: కోస్తాంధ్ర పద్మశాలి సంఘం ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులుగా మంగళగిరికి చెందిన ఆవ్వారు వంశీకృష్ణ ను నియమించారు. ఆదివారం గుంటూరు జిల్లా తెనాలి పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో జరిగిన కోస్తాంధ్ర పద్మశాలి సంఘం విస్తృత స్థాయి సమావేశంలో కోస్తాంధ్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు అవ్వారు వంశీకష్ణకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అందే జగదీష్, పద్మశాలి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కిరణ్, జి. రామాంజనేయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి:నేడు తాడేపల్లి పట్టణంలోని బైపాస్ రోడ్డు అవర్ ప్లేస్ ప్రాంతంలో అత్యవసర విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇ ఎ.సత్యనారాయణ, ఎఇ నాగమల్లేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.



యోగా చేస్తున్న సాధకులు


ముగిసిన యోగా మహోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర సాంస్కృతిక శాఖ సమన్వయంతో హార్ట్‌ఫుల్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో మూడురోజులగా నిర్వహిస్తున్న యోగా మహోత్సవాలు ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో హార్ట్‌ఫుల్‌నెస్ వారి 13 ఏళ్లలోపు పిల్లల్లో అంతర్ దృష్టిని, మేధా సంపత్తిని పెంచుకునే బ్రైటర్ మైండ్స్ కార్యక్రమాన్ని స్వప్న నిర్వహించారు. రామచంద్రా మిషన్ గుంటూరు సెంటర్ కో-ఆర్డినేటర్ రమాదేవి మాట్లాడుతూ ధ్యానంతో పాటు హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో అంతర్‌దృష్టిని, మేధాసంపత్తిని పెంచుకునే సాధనాలను అందరూ వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి రుసుం లేకుండా ఉచితంగా అందిస్తున్న ధ్యానయోగా పద్ధతులను అందరూ అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌యు యోగా డిపార్ట్‌మెంట్ హెచ్‌ఒడి ఎ.రాధిక మాట్లాడారు. హార్ట్‌ఫుల్‌నెస్ ట్రైనర్ రఘురామ్‌తో ధ్యానం నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు హార్ట్‌ఫుల్‌నెస్ జిల్లా కో-ఆర్డినేటర్ సుంకర రామకోటేశ్వరావు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :నంబూరు గ్రామం ఏసు పవిత్ర హృదయం పుణ్యక్షేత్రం ఆర్‌సియం చర్చిలో ఈస్టర్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా చర్చి ఫాదర్ రెవరెండ్ పూదోట నవీన్ వాక్యోపదేశం చేశారు. కార్యక్రమంలో చర్చి పెద్దలు యూత్ సభ్యులు, దీక్షాపరులు పాల్గొన్నారు **.తెనాలి:**పట్టణంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముందుగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో క్రైస్తవులు సమాధుల తోటలకు చేరుకుని, వారి పితరుల సమాధి వద్ద నివాళులర్పించారు. బోస్‌రోడ్డులోని టౌన్ చర్చిలో నిర్వహించిన ప్రార్ధనల్లో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను రెవరెండ్ దేవరపల్లి ఏసురత్నం, రెవరెండ్ యామర్తి లెనిన్‌బాబు, రెవరెండ్ దగ్గుమల్లి సాల్మన్‌రాజు, రెవరెండ్ మత్తే విజయభాస్కర్ ప్రకాష్‌బాబు స్వాగతించారు. **తాడేపల్లి**: పట్టణంలో ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఇందుకోసం చర్చిల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ద్వేషం, అసూయ,దౌర్జన్యం, హింస పనికిరావని, శాంతి, ప్రేమ, క్షమాపణలే సమోన్నతమైనవని నమ్మి క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. **మంగళగిరి:** మంగళగిరి పార్కు రోడ్డు ఇమ్మానుయేలు చర్చిలో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. క్రైస్తవ విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దైవ సేవకులు పాస్టర్ బొంతపురి రవి ప్రకాష్ సందేశం అందించారు.



మంగళగిరిలో ప్రార్ధనలు చేస్తున్న మహిళలు



నవమి ఉత్సవాల్లో అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆత్మకూరు కాపు సంఘం శ్రీరామ మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని మందిరం చైర్మన్ ఎం.జ్యోతిబసు ప్రారంభించారు. సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మందిరం కమిటీ ప్రతినిధులు మొసలి ఏడుకొండలు, చంద్రశేఖర్, ఆకాశం శివరామకృష్ణ, గరికపాటి నరేష్, కోసూరి ఏడుకొండలు, కొల్లా శ్రీనివాసరావు, రాఘువరపు అప్పారావు, బళ్ళా పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న తాటి కృష్ణరావు నాయుడు

అధికారం కోసం కాపులను చీల్చే యత్నం

ప్రజాశక్తి మంగళగిరి రూరల్:అధికారం కోసం కాపులను చీల్చడానికి ప్రయత్నిస్తున్నారని, అందరూ ఐక్యంగా ఉండి బలమైన శక్తిగా ఎదగాలని కాపు రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు కాపు రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ నెలలో పుట్టిన రోజు జరుపుకోనే అసోసియేషన్ ప్రతినిధులు తాటి కృష్ణారావు నాయుడు, సిరిగిరి కృష్ణయ్య, బి. నాగేశ్వరరావు, మిరియాల శివప్రసాద్‌లచే అసోసియేషన్ ప్రతినిధులు కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు టి. సాంబశివరావు, ఈ నారాయణ, జి.చిన్న తిరుపతి నాయుడు, హరినాథ్, ఎంఎస్‌కెశ్రీధర్,కె. నాంచారయ్య, బాలకృష్ణయ్య పాల్గొన్నారు.





ఎండిపోతున్న వేప చెట్లు

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలో వేప చెట్లు ఎండిపోతున్నాయి. మనిషికి అనారోగ్యం చేస్తే దివ్య ఔషధంలా (ఆయుర్వేద వైద్యం) పని చేసే వేప చెట్లు ఎండిపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చెట్ల కాండం బలంగానే ఉన్నా చిటారు కొమ్మన ఉన్న వేప పూత, ఆకు ఎండిపోతున్నాయి. మళ్లీ చిగురు రావడంలేదు. పోతురాజుస్వామిగుడి, రన్నింగ్ రూమ్ సెంటర్, ముగ్గురోడ్డు, సలాం సెంటర్ కొండ పైన ప్రాంతంలో ఈ పరిస్థితి నెలకొంది. తెగులు ఏమైనా వేప చెట్లకు సోకిందా అనే అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పర్యావరణ శాస్త్రవేత్తలు పరిశోధించి తగు నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జీతం కోసం ప్రతినెలా ఎదురు చూపులే!

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న చాంద్‌బాషా

మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖలో ఫ్యామిలీ వెల్ఫేర్ హెడ్ ఆఫ్ ఎకౌంట్, 2211 పద్దు క్రింద పనిచేసే ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నేటి వరకూ జీతాలు జమ కాలేదని, ప్రతినెలా జీతాల కోసం ఎదురు చూడాల్సి వస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా అన్నారు. ఆదివారం ఎపిజిఇఎ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక నగరంపాలెంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించారు. చాంద్‌బాషా మాట్లాడుతూ సాంకేతిక లోపాలను సరిచేసి జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి, ఉపాధ్యక్షులు మహేష్‌బాబు, హుస్సేన్ ఖాన్, జి.శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు నాగేశ్వరరావు, రాధాకృష్ణ, హరికృష్ణ పాల్గొన్నారు.

తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ సంజీవ్‌దేవ్

రసధ్వని పుస్తకావిష్కరణ సభలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-తెనాలి


ఆవిష్కరణలో బుద్ధప్రసాద్, ముత్తేవి, డాక్టర్ దక్షిణామూర్తి

తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి, మనిషిని మనిషిగా తీర్చి దిద్దే సాహిత్యానికి నాంది పలికిన ఘనుడు డాక్టర్ సంజీవ్‌దేవ్ అని శాసనసభ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కవి, రచయిత, చిత్రకారుడు డాక్టర్ సంజీవ్‌దేవ్‌పై రసధ్వని (సంజీవ్‌దేవ్ సాహిత్యం-జీవితం) పేరిట రూపొందించిన పుస్తకావిష్కరణ సభ ఆదివారం రాత్రి స్థానిక నందుపేట కవిరాజాపార్కులోని సీనియర్ సిటిజన్స్ హాల్లో నిర్వహించారు. డాక్టర్ సంజీవ్ దేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు ప్రజాసాహితీ సంపాదకులు కొత్తపల్లి రవిబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సంజీవ్‌దేవ్ ఓ మంచి చిత్రకారుడని, ఆయన సాహిత్యం సామాజిక పరిస్థితులకు అత్యంత సమీపంగా ఉంటుందన్నారు. అన్నింటినీ మించి సంజీవ్‌దేవ్ ప్రకృతి ప్రేమికుడని, పాశ్చాత్య దేశాల్లో స్థిరపడే అవకాశం ఉన్నా, మాతృభూమిపై మమకారంతో స్వగ్రామం తుమ్మపూడిలోనే ఉన్నారన్నారు. ఎంతో విశాలమైన భావాలు కలిగిన వ్యక్తని కొనియాడారు. సంజీవ్‌దేవ్ జీవిత విశేషాలు, సాహితీ సంపదపై ప్రముఖ రచయిత ముత్తేవి రవీంద్రనాథ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, కొత్తపల్లి రవిబాబు వివరించారు. రసధ్వని పుస్తకాన్ని సాహితీప్రియులు రమణ, ఎన్ఆర్ తపస్వి, వి.వెంకటరత్నం సంకలనం చేశారన్నారు. ఈ సందర్భంగా రసధ్వని పుస్తకాన్ని ఆవిష్కరించారు. తొలుత సంజీవ్‌దేవ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్‌దేవ్ ఫౌండేషన్ కార్యదర్శి వైవి రావు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

మానవత్వ విలువలకు అద్దం రెండు ఆకాశాల మధ్య

ప్రజాశక్తి-తెనాలి


నవలను ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ కృపాచారి, హకీంజానీ తదితరులు

మనుషుల మధ్య ప్రేమ, ఐక్యతకు 'రెండు ఆకాశాల మధ్య' నవల అద్దం పట్టిందని ప్రొఫెసర్ గుజ్జర్లమూడి కృపాచారి అన్నారు. ప్రముఖ రచయిత, సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత సయ్యద్ సలీం రచించిన 'రెండు ఆకాశాల మధ్య' నవల పరిచయం, ఆవిష్కరణ సభను స్థానిక కొత్తపేటలోని ఓ హోటల్లో ఆదివారం నిర్వహించారు. పట్టణానికి చెందిన శారద సాహితి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ గుజ్జర్లమూడి కృపాచారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సయ్యద్ సలీం రచనాశైలి, నవలలో ప్రతిబింబించిన మానవత్వపు విలువలు హిందూ-ముస్లిం ఐక్యతకు చిహ్నంగా నిలిచాయన్నారు. రచయిత సలీం మాట్లాడుతూ దేశ విభజన సమయంలో సరిహద్దులోని ఇరు దేశాలకు చెందిన రెండు గ్రామాలను కథాంశంగా తీసుకుని, మతం కంటే మానవత్వం గొప్పదన్న భావంతో నవలా రచన సాగించామన్నారు. రచయిత పరిచయాన్ని, నవలపై విశ్లేషణను ప్రముఖ బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీంజాని చేశారు. ఈ సందర్భంగా సలీంను సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వై.హనుమంతరావు, కోశాధికారి పి.నాగేంద్రం, ఎన్.వెంకటేశ్వరరావు, బి.కృష్ణ, జి.మురళీకృష్ణ, వి.భీమేశ్వరప్రసాద్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ సామాజిక స్పృహ అభినందనీయం

ఉచిత కంటి వైద్యశిబిరం ప్రారంభంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మణరావు తదితరులు

ఉపాధ్యాయుల సమస్యలపై ఆందోళనలతోపాటు, సామాజిక కార్యక్రమాల్లోనూ యుటిఎఫ్ కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి బృందం సౌజన్యంతో స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎమ్మెల్సీ లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మనిషికీ, సంస్థలకూ సామాజిక స్పృహ అవసరమన్నారు. యుటిఎఫ్‌ని, శంకర్ కంటి ఆసుపత్రి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ మాట్లాడుతూ యుటిఎఫ్ గతంలోనూ వలస కూలీలకు నిత్యావసర సరుకులు పంపిణీ, కరోనా ఐసోలేషన్ సెంటర్ నిర్వహణ, వరద బాధితులకు ఆర్థిక సహకారం లాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. శంకర ఆసుపత్రి వైద్యులు కాశీప్రసాద్ మాట్లాడుతూ మెరుగైన చికిత్స అందించి కంటి చూపు కాపాడటమే శంకర్ కంటి ఆసుపత్రి లక్ష్యమని పేర్కొన్నారు. వైద్య శిబిరంలో 100 మందికి పరీక్షలు నిర్వహించారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచురణల కమిటి చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, ఎమ్‌డి.షకీలాబేగం, ఎం.గురుబ్రహ్మం, కె.శ్రీదేవి, ఎం.కోటిరెడ్డి, ఎం.ధనరాజారావు, ప్రభూజీ, చిన్నయ్య, బాజీబాబా పాల్గొన్నారు.

శ్రీశ్రీ జయంతి వేడుకల్లో కవి ఆళ్ల నాగేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలి


ఆళ్ల నాగేశ్వరరావును సత్కరిస్తున్న పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లో పట్టణానికి చెందిన కవి అళ్ల నాగేశ్వరరావును సత్కరించారు. శ్రీశ్రీ జయంతిని పురస్కరించుకుని విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్లో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీపై కవితల పోటీల్లో ఆళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు. శ్రీశ్రీ పిలుపు పేరిట నాగేశ్వరరావు కవితను వినిపించారు. కార్యక్రమంలో సెక్రటరీ, అండ్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ డి.ఇంతియాజ్, వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు వేముల హజరత్తయ్య, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్‌బ్యాంక్ అండ్ ప్రాజెక్ట్స్ కో-ఆర్డినేటర్ బివిఎస్ కుమార్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీమోహనరాజు పాల్గొన్నారు.

మిర్చి ధరల తగ్గుదల తాత్కాలికమే

మిర్చి ధరలు తగ్గుదల తాత్కాలికమేనని, వచ్చేనెల నుంచి మళ్లీ ధరలు పెరుగుతాయని మిర్చి యార్డు చైర్మన్‌గా మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పలు కారణాలతో మిర్చి ధరలు స్వల్పంగా తగ్గాయన్నారు. యార్డులో రైతులకు మరిన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామన్న ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలు తెలిపారు.

- బంగ్లాదేశ్‌కు నిలిచిన ఎగుమతులు
- రైతులకు మెరుగైన సౌకర్యాలకు ప్రాధాన్యం
- రూ.7 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
- ప్రజాశక్తితో మిర్చియార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి

ఇంటర్వ్యూ



మిర్చి ధరల తగ్గుదలకు కారణం?

బంగ్లాదేశ్‌కు మిర్చి ఎగుమతులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. రంజాన్ పండగ తరువాత మళ్లీ ఎగుమతి ఆర్డర్లు వస్తాయి. దీంతో బంగ్లాదేశ్ మీదుగా ఇతర దేశాలకు మిర్చి ఎగుమతి అవుతుంది. వచ్చే నెల నుంచి మిర్చి ధరలు మళ్లీ పెరుగుతాయని అనుకుంటున్నాం. ప్రస్తుతం సగటు ధర రూ.18 వేల నుంచి రూ.20 వేలు తగ్గడం లేదు. అంతే గాక అకాల వర్షాల వల్ల మిర్చి నాణ్యత కొంత తగ్గింది. ధరల తగ్గుదలకు ఇది కూడా ఒక కారణం. మిర్చిని అరబెట్టుకుని వస్తే తేమశాతం లేకుండా ఉంటే ధర వస్తుంది. తామర తెగుల నివారణకు కొంతమంది ఇబ్బడిముబ్బడిగా పురుగు మందులు వాడటం వల్ల కూడా నాణ్యత తగ్గుతోంది. ధర ఎంత తగ్గినా రంజాన్ తర్వాత రూ.20 వేలు దాటుతుందని భావిస్తున్నాం.

యార్డులో అభివృద్ధి పనులు?

యార్డులో రూ.7 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే పనులు చేపడతాం. ప్రధానంగా యార్డు పరిధిలో రోడ్ల నిర్మాణం, దెబ్బతిన్న భవనాలను తొలగించి నూతన భవనాలను నిర్మించడం, తాగునీటి పైపులైన్లు, టాయిలెట్స్ మరమ్మతులు చేపడుతున్నాం. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలిగిరి సూచనలతో పలు ప్రతిపాదనలు చేశాం.

రైతులకు అందిస్తున్న సౌకర్యాలు?

యార్డులో ప్రతిరోజు వెయ్యి మందికిపైగా రైతులకు ఉచితంగా భోజనం పెడుతున్నాం. వారి వసతికి నిర్మించిన భవనంలో తగిన సౌకర్యాలు కల్పిస్తున్నాం. కూలర్స్, ఎసి సదుపాయాలు మెరుగుపరుస్తున్నాం. వర్షం వస్తే మిర్చి తడిసిపోకుండా ముందస్తుగా టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచుతున్నాం. వేకువజామున సరుకు భారీగా వచ్చే సమయంలో ఆకస్మికంగా వర్షం వచ్చిన మిర్చి తడవకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు చెబుతున్నాం. వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలు ఆధారంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం. యార్డులో వర్షం వచ్చినా సరుకు తడవకుండా రైతులకు తగిన సదుపాయాలు కల్పిస్తున్నాం. ఒకవేళ తడిస్తే ఆరబెట్టుకోవడానికి ప్రత్యేకంగా ప్లాట్‌ఫారాలు కూడా ఏర్పాటు చేశాం.

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి